క్లుప్తంగా

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మార్కెట్ యార్డు లో మంగళవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఆరెపల్లి సాయిలు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ కార్మికుల హక్కులను కాలరాస్తున్నాడని పేర్కొన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చి డ్రైవర్ రంగానికి చేసింది ఏమి లేదన్నారు. కాగ డ్రైవర్ల ఓట్లు అడిగె హక్కు బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేదన్నారు. నాయకులు మౌలానా, రాజేశ్వర్, కిష్టయ్య, పెరిజ్, రహీం, బాలయ్య, సుధాకర్, గంగాధర్ పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి



రుద్రూర్: తమకు నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని జీపీ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రుద్రూర్ ఎంపీవో సాయిలుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సేవలందించే కార్మికులు మరణిస్తే, వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమన్నారు. కార్మికులు శ్రీకాంత్, సంతోష్, రాజు, మహమూద్, నాగన్న, కృష్ణ, నర్సింలు, అనిత, సావిత్రి, లక్ష్మి పాల్గొన్నారు

బీజేపీలోకి రాయకూర్ మాజీ సర్పంచ్



రుద్రూర్: మండలంలోని రాయకూర్ మాజీ సర్పంచ్ చెలిమెల సావిత్రి మంగళవారం బీజేపీలో చేరారు. జిల్లా కేంద్రంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు సుధాకర్‌గౌడ్, హరికృష్ణ, ఎముల గజేందర్, సాయినాథ్, కృష్ణం రాజు, తోట శంకర్, రాజేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వెంటే రజకులు



బోధన్‌టౌన్(బోధన్): రజక కుల సంఘ సభ్యులు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, సంఘ అధ్యక్షుడు పెంటోల్ల లక్ష్మణ్, మల్లెపూవుల శంకర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడం మాకు తెలియదని సంఘ సభ్యులు తెలిపారు. పట్టణంలో మంగళవారం వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నాయకులు సురేష్ చౌదరి, ప్రవీణ్, గడ్డం మోహన్, కుమ్మన్‌పల్లి రమేష్, శేఖర్ చౌదరి ఉన్నారు.

వైభవంగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



మాక్లూర్: మండలంలోని ఒడ్యాట్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో మంగళవారం ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా కొనసాగింది. గ్రామాభివృద్ధి కమిటీ, గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు, మంగళహారతులతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ రామడోల్ల సుధా, బడుగు సత్యం, కరణ్‌గౌడ్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

చెరువులో చేపపిల్లల విడుదల



వర్ని: మోస్రాలోని పెద్ద చెరువులో మంగళవారం ఎంపీడీవో భారతి చేప పిల్లలను విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 100% సబ్సిడీతో వచ్చిన చేప పిల్లలను మత్స్యకారుల అభివృద్ధి కోసం విడుదల చేసినట్లు ఎంపీడీవో వెల్లడించారు. జీపీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి మహమ్మద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

- ఎలక్షన్ సిబ్బందికి ట్రెయినర్స్ సూచన
- బోధన్‌లో ముగిసిన శిక్షణ తరగతులు



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న మాస్టర్ ట్రెయినర్స్

బోధన్: ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, ఉద్యోగులు ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎన్నికల విధుల శిక్షణ తరగతుల మాస్టర్ ట్రెయినర్స్ సిబ్బందికి సూచించారు. నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పట్టణంలోని ఇందూర్ బీఈడీ కళాశాలలో నియోజక వర్గంలోని ప్రభుత్వ ఉద్యోగులకు పీవో,ఏపీవో, జోనల్ ఆఫీసర్ల ఎన్నికల విధులపై రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి.

ఇక్కడ శిక్షణ పొందిన ఉద్యోగులు, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వర్తిస్తారు. బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రాజాగౌడ్ శిక్షణ తరగతులను పర్యవేక్షించారు. శిక్షణా తరగతుల జిల్లా మాస్టర్ ట్రెయినర్ ,ఎడపల్లి ఎంపీడీవో గోపా ల క్రిష్ణ, మరో 12మంది మాస్టర్ ట్రెయినర్స్ ఎన్ని కల విధులు, నిబంధనలు, బాధ్యతలను వివరించారు. ఎన్నికల్లో కీలకమైన పోలింగ్ నిర్వహణలో పీవోలు, ఏపీవోలు, జోనల్ ఆఫీసర్లకు కీలకమైన పాత్ర, బాధ్యతలుంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

బట్టాపూర్ క్వారీతో లూటీ చేశారు



బట్టాపూర్‌లో మాట్లాడుతున్న అన్నపూర్ణమ్మ

మోర్తాడ్: ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ క్వారీని అడ్డం పెట్టుకుని ప్రకృతిని దెబ్బతీసి, ప్రజాధనం లూటీ చేశారని దీని వెనుక మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఆయన బంధువుల హస్తం ఉందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ బాల్కొండ అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ ఆరోపించారు. బట్టాపూర్, తడపాకల్‌లో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించి, మాట్లాడారు. నియోజకవర్గంలో అభివృద్ధి పేర కమీషన్లు దండుకున్నారని, ఎక్కడ కూడా అభివృద్ధి జరుగలేదన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా గంజాయికి అలవాటు చేసి మత్తులో జోగేలా చేశారని ఆరోపించారు. పల్లెల్లో పనులు కేంద్రం ఇచ్చిన నిధులతోనే చేపట్టారని రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమిలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఏలేటి నారాయణరెడ్డి, తోకల నర్సయ్య, మల్కన్నగారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: మండలంలోని దేవన్ పల్లికొండ, లింగాపూర్ గ్రామాల్లో బాల్కొండ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏ గ్రామానికి వెళ్లిన బీజేపీకి విశేష స్పందన లభిస్తుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను జయప్రదం చేయాలి



బాల్కొండ/కమ్మర్‌పల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 2న వేల్పూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. బా ల్కొండ, కమ్మర్‌పల్లిలో మంగళవారం పార్టీ నాయకులు వేర్వేరుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సభకు పార్టీ శ్రేణులు, ప్రజ లు భారీగా తరలిరావాలని కోరారు. నాయకులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, ముస్కు భూమేశ్వర్, సామవెంకట్‌రెడ్డి, బద్దం నర్సారెడ్డి, విద్యాసాగర్, వాహబ్, గుంట దేవేందర్, బద్దం రాజేశ్వర్, అహ్మద్, రఘు, సుభాష్‌గౌడ్, నోముల నరేందర్, పాషా. సుధాకర్ పాల్గొన్నారు.

లిఫ్టుల ఏర్పాటు ఘనత కాంగ్రెస్‌దే



డొంకేశ్వర్‌లో మాట్లాడుతున్న ఆర్మూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ్ రెడ్డి

డొంకేశ్వర్(ఆర్మూర్): ఆర్మూర్ నియోజకవర్గంలోని వ్యవసాయ ఆధారిత గ్రామాలకు లిఫ్టులను ఏర్పాటు చేసి పంటలకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతోపాటు కోమట్‌పల్లి, నికాల్‌పూర్, నూత్‌పల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు పార్టీ శ్రేణులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. వినయ్‌రెడ్డి మాట్లాడుతూ.. డొంకేశ్వర్ మండల పరిధిలోని గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని, బీఆర్ఎస్ పాలన పూర్తిగా అవినీతి, కమీషన్ల కోసమే నడిచిందని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. నాయకులు గోడిశరం భూమేశ్‌రెడ్డి, మంద మహిపాల్, విజయ్, సీనియర్ నాయకులు దేగాం గంగారెడ్డి, శ్రీనివాస్, సాయన్న పాల్గొన్నారు.

స్మైల్ స్కూల్‌లో హాలోవీన్స్ డే



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని స్మైల్ పాఠశాలలో మంగళవారం హాలోవీన్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు దెయ్యాలు, మంత్రగత్తెల వేషధారణలతో అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ షభానా గోహర్, డైరెక్టర్ రఫీగోహర్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



ఊట్‌పల్లిలో మాట్లాడుతున్న మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి

బోధన్‌రూరల్(బోధన్): అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి అన్నారు. బోధన్ మండలంలోని ఊట్‌పల్లి, అమ్దాపూర్, బెల్లాల్, ఏరాజ్‌పల్లి గ్రామాల్లో మంగళవారం సుదర్శన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్‌రెడ్డి, టీపీసీసీ డెలిగెట్ గంగాశంకర్, నాగేశ్వర్ రావు, మందర్న రవి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎడపల్లి: మండలంలోని పోచారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ఇస్తారి తండ్రి తాడేం గంగారాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మంగళవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే షకీల్ పరామర్శించారు.

త్వరలో సంచార జాతులపై సర్వే

నవీపేట: సంచార జాతుల జీవన విధానంపై సర్వే చేసేందుకు డీఎన్‌టీ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు ప్రవీన్ శివాజీ రావ్ వచ్చే నెల 2న జిల్లా కేంద్రానికి వస్తున్నట్లు డీఎన్‌టీ జిల్లా అధ్యక్షుడు శరత్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంచార జాతులకు చెందిన నిరుపేదలు నివసించే పలు ప్రాంతాలలో పర్యటిస్తూ, సర్వే చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పటేల్ సేవలు మరువలేనివి



రాణాకలాన్‌లో పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

ఎడపల్లి(బోధన్): స్వాతంత్ర్య సమరయోధులు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సేవలు మరువలేనివని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రానాకలాన్‌లో మంగళవారం పటేల్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. నాయకులు శ్రీధర్, సుర కిరణ్, గేంటే శ్రీనివాస్, గుండ సీను, చిలుక ప్రవీన్, సంజీవ్, చింతల్ రవి పాల్గొన్నారు.

కళాశాలలో జాతీయ సమైఖ్యతా ప్రతిజ్ఞ



భీమ్‌గల్ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

భీమ్‌గల్: పటేల్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -1, 2 ప్రోగ్రాం అధికారులు కృష్ణదాస్, సాయికుమార్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులతో జాతీయ సమైఖ్యతా ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కమ్మర్‌పల్లి/వేల్పూర్: కమ్మర్‌పల్లి మండలంలోని అమీర్‌నగర్‌కు చెందిన 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, వేల్పూర్ మండలం రామన్నపేట్, అమీనాపూర్, కొత్తపల్లి కే గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి మోర్తాడ్‌లో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు క్యాతం గంగారెడ్డి, తిప్పిరెడ్డి శ్రీనివాస్, సుంకెట రవి, పడిగెల ప్రవీణ్, చిన్నయ్య, అశోక్, అంజి, కిషోర్, రాజాగౌడ్, దశగౌడ్, నర్సాగౌడ్ ఉన్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళి



కోటగిరిలో నివాళులు అర్పిస్తున్న నాయకులు



చందూర్‌లో..

రుద్రూర్/వర్ని: దివంగత ప్రధాని ఇందిరా గాంధీకి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. కోటగిరి, చందూర్ మండలాల్లో మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. షాహిద్, కొట్టం మనోహర్, గంగాధర్ దేశ్‌ముఖ్, ఆనంద్, అబ్బయ్య, రాజయ్య, పాషా, ఆయూబ్, లక్ష్మణ్, శ్రీను, నరసారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సంగం సాయిలు, అశోక్, విశ్వనాథం గుప్తా పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు



ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ఎల్లమ్మకు బోనాలు ఊరేగించి నైవేద్యాలు సమర్పించారు. ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, సందీప్‌గౌడ్, గౌడ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ సిటీ: నగరంలోని నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ భవనంలో సోమవారం రాత్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది రావులపల్లి జగదీశ్వర్‌రావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా విజయ్ కుమార్(రాజు), ప్రధాన కార్యదర్శిగా కమల్ ఇనాని, సహాయ కార్యదర్శిగా సూరజ్ అగర్వాల్, కోశాధికారిగా హితేన్ భీమని, కార్యవర్గ సభ్యులుగా నరసింహారెడ్డి, గోపాల్ సోనీ, పద్మనాభరెడ్డి, రాజీవ్ దువ్వ, దేవిదాస్, శ్రీనివాసరావు, దర్శన్‌సింగ్, హరిప్రసాద్, డాక్టర్ కొలయ్య, విశాల్, రామ్‌రెడ్డి, ధర్మేంద్ర గాంధీ, పృథ్వీరాజ్‌గౌడ్, వినోద్‌కుమార్, శివప్రసాద్, మధుసూదన్, రాజేందర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా కుమార్‌శర్మ, శ్యామ్ అగర్వాల్, హరిప్రసాద్, మాజీ అధ్యక్షుడు మోటూరి దయానంద్, భక్తవాత్సల్యం, వెంకట నర్సాగౌడ్, దినేష్‌రెడ్డి ఉన్నారు.

జీవాలకు పీపీఆర్ టీకాలు

సిరికొండ: మండల కేంద్రంలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేసినట్లు పశుసంవర్ధక శాఖ అధికారి బాబురావు తెలిపారు. పశువైద్య సిబ్బంది శ్రీనివాస్, చంద్రశేఖర్, సతీష్, మమత జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఓడిస్తేనే సామాజిక మార్పు సాధ్యం



లక్కంపల్లిలో మాట్లాడుతున్న పైడి రాకేష్‌రెడ్డి

నందిపేట్ (ఆర్మూర్): కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని ఓడిస్తేనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని ఆర్మూర్ బీజేపీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తల్వేద, లక్కంపల్లి, చిమ్రాజ్‌పల్లి, మల్లారం గ్రామాలలో మంగళవారం ఆయన ఎన్నికలప ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే లక్కంపల్లిలో సెజ్ భూములు కాపాడుతానని, వందలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. లక్కంపల్లి గ్రామ ప్రజలు బీజేపీకే ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ భాగ్య చిన్నయ్య, మల్లారం అశోక్, చిమ్రాజ్‌పల్లి గ్రామానికి 100మంది బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు. నాయకులు పల్లెపురాజు, బూతం సాయిరెడ్డి, గంగారెడ్డి, సాయిరెడ్డి, విపుల్‌రావు, రవి పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో మరోసారి గెలిపించండి

- ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి



గురడిరెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

ఆర్మూర్: నా గెలుపు ఆర్మూర్ అభివృద్ధికి మరో మలుపు, మీ కడుపులో తలపెట్టి అడుగుతున్నా మరోసారి నన్ను గెలిపించండి జీవితాంతం మీ కనుసన్నల్లో పని చేస్తానంటూ ఆర్మూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. పట్టణ (అర్గుల్) శివారులోని జిల్లా గురడిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నియోజకవర్గ గురడిరెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. అభివృద్ధిలో ఆర్మూర్ నియోజకవర్గాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టానన్నారు. నా సేవలను గుర్తించి మూడో సారి నన్ను దీవించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

ఆర్మూర్: ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు సింగిల్ డిజిటే గతి అని ధీమా వ్యక్తం చేశారు.

బీజేపీతోనే బీఆర్ఎస్‌కు పోటీ



నవీపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్

నవీపేట: రానున్న ఎన్నికల్లో బీజేపీతోనే మాకు పోటీ ఉంటుందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యకర్తలతో రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఆర్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని అన్ని సర్వేలు చెబుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌కు బీజేపీతోనే హోరాహోరీ పోరు ఉంటుందన్నారు. ఈ హోరాహోరీ పోరులో బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీపీ సంగెం శ్రీనివాస్, నాయకులు నర్సింగ్‌రావ్, ఆసోల్ల శ్రీనివాస్, తెడ్డు పోశెట్టి, న్యాలకంటి అబ్బన్న, ప్రవీణ్‌కుమార్, బుచ్చన్న, అల్లం రమేష్, మల్లేష్, అల్తాఫ్, అంజలి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



గోసంగి సభ్యులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్/కమ్మర్‌పల్లి: బాల్కొండ నియోజవర్గంలోని పలు మండలాలు, గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు, యువకులు సుమారు 500 మంది మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వేల్పూర్‌లో మంగళవారం వారికి మంత్రి ప్రశాంత్‌రెడ్డి గులాభి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు రేగుంట దేవేందర్, సర్పంచ్ స్వామి, ఎంపీటీసీలు అజ్మత్ హుస్సేన్, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానాలు

వేల్పూర్: ఏర్గట్ల మండలం బట్టాపూర్‌కు చెందిన గౌడసంఘం, కమ్మర్‌పల్లి గోసంగి సంఘం,భీమ్‌గల్ మండలం పిప్రికి చెందిన ఒడ్డెరసంఘం, జాన్కంపేట్ గ్రామానికి చెందిన సర్వసంఘ సభ్యులు మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. తీర్మాన పత్రాలను మంగళవారం అందజేశారు. దీంతో వారికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

దివ్యాంగులను విస్మరించిన పార్టీలు

నిజామాబాద్‌నాగారం: అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రకటించిన మేనిఫెస్టోలో దివ్యాంగుల సంక్షేమాన్ని విస్మరించాయని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్, అడివయ్య పేర్కొన్నారు. నగరంలో మంగళవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 43 లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం పట్ల రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదన్నారు. రాజకీయ పార్టీలన్నీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలను సవరించి వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా డిక్లరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, మిత్రపక్షాలను ఓడించాలని పిలుపునిచ్చారు. బసవరాజు పాటిల్, రమేష్‌బాబు, రాములు, నజీర్, సాయిలు, లక్ష్మి, పాండు, బిజ్జన్న, శ్రీనివాస్, గంగారం సావిత్రి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



బోధన్‌టౌన్(బోధన్): యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తలారి నవీన్ ఫేస్‌బుక్‌లో తన ఫోటోతో పాటు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఫోటోలతో అసర్ హైమద్ అనే వ్యక్తి మెసేజ్‌లు పెడుతున్నారని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అతడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు ఇమ్రాన్, ఖలీం, సాయికృష్ణ, దాము ఉన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	లింగోచ్చా(తెలుగు) - 1.45, ఒక్కడే-1 (తెలుగు) - 4.45, మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు) - 7.25, ఓటు (తెలుగు) - 10.30
స్క్రీన్-2 -	భగవంత్ కేసరి (తెలుగు) - 11.15, 2.40, 6.05, 9.30
స్క్రీన్-3 -	లియో (తెలుగు) - 11.55, 3.20, 6.45, 10.10
స్క్రీన్-4 -	మార్టిన్ లూథర్ కింగ్ (తెలుగు)-12.05, నాగేశ్వరరావు-3.10, 6.35, 10.00